| 8వ అధ్యాయము | | Luke Chapter 8 |
|---|---|---|
| ఆ తరువాత యేసు దేవుని రాజ్యసువార్తను ప్రకటించుచు ప్రతిపట్టణములోనుప్రతిగ్రామములోను సంచరించుచుండగా, పన్నెండు మంది శిష్యులను, అపవిత్రాత్మలును, వ్యాధులును | 1 | And it came to pass afterward, that he went throughout every city and village, preaching and shewing the glad tidings of the kingdom of God: and the twelve were with him, |
| పోగొట్టబడిన కొందరు స్త్రీలును, అనగా ఏడు దయ్యములు వదలిపోయిన మగ్దలేనే అనబడిన మరియయు, హేరోదు యొక్క గృహ నిర్వాహకుడగు కూజా భార్యయగు | 2 | And certain women, which had been healed of evil spirits and infirmities, **Mary called Magdalene**, out of whom went seven devils, Matt 27:56 |
| యోహన్నయు, సూసన్నయు ఆయనతో కూడా నుండిరి. వీరును ఇతరులు అనేకులను తమకు కలిగిన ఆస్తితో వారికి ఉపచారము చేయుచుండిరి. | 3 | And Joanna the wife of Chuza Herod's steward, and Susanna, and many others, which ministered unto him of their substance. |
| బహుజనసమూహము కూడి ప్రతి పట్టణమునుండి ఆయన యొద్దకువచ్చుచుండగా, ఆయన ఉపమాన రీతిగా వారితో | 4 | And when **much** people were gathered together, and were come to him out of every city, he spake by a parable: Matt 13:2 |
| "ఒక రైతు తన విత్తనములను విత్తుటకు బయలుదేరెను. అతడు విత్తుచుండగా కొన్ని విత్తనములు త్రోవ పక్కను పడి త్రొక్కబడెను, పక్షులు వచ్చి వాటిని తిని వేసెను. | 5 | ***A sower went out to sow his seed: and as he sowed, some fell by the way side; and it was trodden down, and the fowls of the air devoured it.*** **Matt 13:3-4, Mark 4:3-4,** |
| కొన్ని రాతి నేలను పడెను, అవి మొలిచి చెమ్మలేనందు వలన ఎండిపోయెను. | 6 | ***And some fell upon a rock; and as soon as it was sprung up, it withebecause it lacked moisture.*** **Matt 13:5-6, Mark 4:5-6** |
| మరి కొన్ని ముండ్ల పొదలలో పడెను. వాటితో కూడా ముండ్ల పొదలు మొలిచి వాటిని నణచి వేసెను. | 7 | ***And some fell among thorns; and the thorns sprang up with it, and choked it.*** **Matt 13:7, Mark 4:7** |
| మరి కొన్ని మంచి నేలను పడెను. అవి మొలిచి నూరంతలుగా ఫలించెను" అని ఈ మాటలు పలుకుచు- "వినుటకు చెవులున్నవాడు వినును గాక" అని బిగ్గరగా చెప్పెను. | 8 | ***And other fell on good ground, and sprang up, and bare fruit an hundredfold.*** And when he had said these things, he cried, He that hath **ears** to hear, let him hear. Matt 13:8, Mark 4:8, Matt 11:15, Matt 13:9, Matt 13:43, Mark 4:9, Mark 4:23, Mark 7:16, Rev 2:7, Rev 2:11, Rev 2:17, Rev 2:29, Rev 3:6, Rev 3:13, Rev 3:22, Rev 13:9 |
| ఆయనశిష్యులుఈ ఉపమాన భావమేమిటని ఆయన నడుగగా | 9 | And his disciples asked him, saying, What might this parable be? Matt 13:10, Mark 4:10 |
| ఆయన వారితో- 'దేవుని రాజ్యమర్మము ఎరుగుటకు మీకనుగ్రహింపబడియున్నది ఇతరులైతే చూచియు చూడకయు, వినియు గ్రహింపక వుండునట్లు వారికి ఉపమాన రీతిగా బోధింపబడుచున్నవి. | 10 | And he said, ***Unto you it is given to know the mysteries of the kingdom of God: but to others in parables; that seeing they might not see, and hearing they might not understand.*** Matt 11:25, 13:11, 16:17, Mark 4:11, 1st Cor 2:10, Col 1:26, 1st John 2:27 Isa 6:9, Ezek 12:2, Matt 13:14, John 12:40, Acts 28:26, Romans 11:8 |
| ఈ ఉపమానము యొక్క అర్థమేమనగా- విత్తనము దేవుని వాక్యము. త్రోవ ప్రక్క నుండువారు, | 11 | *Now the parable is this: The seed is the word of God.* Matt 13:18, Mark 4:14 |
| వారు వాక్యమును విందురు గాని నమ్మి రక్షణ పొందకుండునట్లు సాతాను వచ్చి వారి హృదయము లలో నుండి ఆ వాక్యము నెత్తికొని పోవును. | 12 | ***Those by the way side are they that hear; then cometh the devil, and taketh away the word out of their hearts, lest they should believe and be saved.*** |
| రాతినేల నుండు వారెవరనగా, వినినప్పుడు వాక్యమునెంతో సంతోషముగా అంగీకరింతురు, వారికివేరు లేనందున కొంచెము కాలమే నమ్మి శోధనలొచ్చినప్పుడు తొలగిపోవుదురు. | 13 | ***They on the rock are they, which, when they hear, receive the word with joy; and these have no root, which for a while believe, and in time of temptation fall away.*** |
| ముండ్ల పొదలలో పడిన విత్తనమును పోలిన వారెవరనగా, వాక్యమును విని కాలము గడచుకొలది సుఖదుఃఖముల చేత, ధనభోగముల చేత అణచివేయబడి సంపూర్ణముగా ఫలించని వారు. | 14 | ***And that which fell among thorns are they, which, when they have heard, go forth, and are choked with cares and riches and pleasures of this life, and bring no fruit to perfection.*** |
| మంచి నేలను పడిన విత్తనములను పోలిన వారెవరనగా, యోగ్యమైన మంచి మనస్సుతో వాక్యమును విని హృదయములలో దానిని భద్ర | 15 | ***But that on the good ground are they, which in an honest and good heart, having heard the word, keep it, and bring forth fruit with patience.*** |

| | | |
|---|---|---|
| పరచుకొని దానిని అనుసరించి మంచి ఫలములను ఫలించువారు” | | |
| ఎవడును దీపము ముట్టించి పాత్ర క్రిందనో మంచము క్రిందనో పెట్టడు గాని, అందరికి వెలుగు నిచ్చుటకు దానిని ఎత్తైన దీపస్తంభము మీద పెట్టును. | 16 | ***No man, when he hath lighted a candle, covereth it with a vessel, or putteth it under a bed; but setteth it on a candlestick, that they which enter in may see the light.*** **Matt 5:15, Mark 4:21, Luke 11:33** |
| తేటపరచబడని రహస్యమేదియు లేదు, తెలియ జేయబడకయు బయలు పడకయు ఉండు మరుగైన దేదియు లేదు. | 17 | ***For nothing is secret, that shall not be made manifest; neither any thing hid, that shall not be known and come abroad.*** **Matt 10:26, Mark 4:22** |
| కలిగిన వానికి యియ్యబడును, లేని వాని యొద్ద నుండి వాని కున్నది కూడా తీసివేయబడును గనుక మీరేలాగు వినుచున్నారో చూచుకొనుడి” అని చెప్పెను | 18 | ***Take heed therefore how ye hear: for whosoever hath, to him shall be given; and whosoever hath not, from him shall be taken even that which he seemeth to have.*** **Matt 13:12, Mark 4:25, Luke 19:26** |
| ఆయన తల్లియు ఆయన సోదరులును ఆయన యొద్దకు వచ్చి, జనులు గుంపులుగా నుండుట చేత ఆయన దగ్గరకు రాలేకపోయిరి. అప్పుడు | 19 | Then came to him his mother and his brethren, and could not come at him for the press. Matt 12:46, Matt 13:55, Mark 3:31, 6:3, John 2:12, John 7:3, 5, Acts 1:14, 1st Cor 9:5, Gal 1:19 |
| ఎవరో వచ్చి నీ తల్లియు సోదరులును నిన్ను చూడగోరి వెలుపల నిలిచియున్నారని ఆయనకు తెలియజేయగా, | 20 | And it was told him by certain which said, Thy mother and thy brethren stand without, desiring to see thee. |
| ఆయన - “దేవుని వాక్యము విని దాని ప్రకారము జరిగించు వీరే నా తల్లియు నా సహోదరులును” అని వారితో చెప్పెను. | 21 | And he answered and said unto them, ***My mother and my brethren are these which hear the word of God, and do it.*** |
| మరియొకనాడు ఆయన తన శిష్యులతో కూడా దోనె యెక్కి “సముద్రపు ఆవలి ఒడ్డునకు పోవుదము” అని చెప్పగా వారంతా ఒక దోనెలో బయలుదేరిరి. | 22 | Now it came to pass on a certain day, that he went into a ship with his disciples: and he said unto them, ***Let us go over unto the other side of the lake.*** And they launched forth. |
| ప్రయాణములో ఆయన నిద్రించెను. అంతలో గాలి వాన అకస్మాత్తుగా వచ్చి దోనె నీళ్ళతో నిండిన కారణముగా వారు అపాయస్థితిలో నుండిరి. | 23 | But as they sailed he fell asleep: and there came down a **storm** of wind on the lake; and they were filled with water, and were in jeopardy. Matt 8:24, Mark 4:37 |
| శిష్యులు యేసునొద్దకు వచ్చి ఆయనను నిద్రనుండి లేపుచు - “ప్రభువా, ప్రభువా మేము మునిగి పోవుచున్నాము నశించిపోవుచున్నాము” అని చెప్పగా యేసు లేచి ఆ గాలిని నీటిని ఆగమని గద్దించగా అవి అణగి నిమ్మళమాయెను. | 24 | And they came to him, and awoke him, saying, Master, master, we perish. Then he arose, and rebuked the wind and the raging of the water: and they ceased, and there was a calm. |
| అప్పుడాయన “మీ విశ్వాసమేమైనది” అని వారి నడిగెను. అయితేవారుభయపడిఈయన గాలికిని నీటికిని ఆజ్ఞాపించగా అవి లోబడుచున్నవే ఈయన ఎవరో అని ఆశ్చర్యపడి - ఈయన ఎంత గొప్ప వాడోనని ఒకనితో ఒకరు చెప్పుకొనిరి. | 25 | And he said unto them, ***Where is your faith?*** And they being afraid wondered, saying one to another, What manner of man is this! for he commandeth even the winds and water, and they obey him. |
| వారు గలిలయకు ఎదురుగా నుండు గెరసీనుల దేశమునకు వచ్చిరి. ఆయన ఒడ్డున దిగినప్పుడు దయ్యముపట్టిన | 26 | And they arrived at the country of the Gadarenes, which is over against Galilee. |
| ఆ ఊరి వాడొకడు ఆయనకు ఎదురుగా వచ్చెను. వాడు బహు కాలమునుండి బట్టలు కట్టుకొనక సమాధులలోనే గాని యింటనుండెడివాడు గాడు. | 27 | And when he went forth to land, there met him out of the city a certain man, which had devils long time, and ware no clothes, neither abode in any house, but in the tombs. |
| వాడు యేసుని చూచి, కేకలు వేసి ఆయన ఎదుట సాగిలపడి - యేసూ, సర్వోన్నతుడైన దేవుని కుమారుడా, నాతో నీకేమి? నన్ను బాధపరచకుమని కేకలు వేసెను. | 28 | When he saw Jesus, he cried out, and fell down before him, and with a loud voice said, What have I to do with thee, Jesus, thou Son of God most high? I beseech thee, torment me not. |
| ఏలయనగా ఆయన- “ఈ మనుష్యుని విడిచి వెలుపలికి రమ్ము” అని ఆ అపవిత్రాత్మకు ఆజ్ఞాపించెను. అది అనేక పర్యాయములు వానిని పట్టుచు వచ్చెను గనుక వానిని గొలుసులతోను కాలిసంకెళ్ళ తోను కట్టి కావలి యందుంచిరి గాని, వాడు బంధకములను తెంపగా దయ్యము వానిని అడవిలోనికి తోలుకొని పోయెను. | 29 | (For he had commanded the unclean spirit to come out of the man. For oftentimes it had caught him: and he was kept bound with chains and in fetters; and he brake the bands, and was driven of the devil into the wilderness.) |

| | | |
|---|---|---|
| యేసు-"నీపేరేమి?" అని వాని నడుగగా, చాలా దయ్యములు వానిలో చొచ్చియుండెను గనుక వాడు తన పేరు సేన, యని చెప్పి, | 30 | And Jesus asked him, saying, ***What is thy name?*** And he said, Legion: because many devils were entered into him. |
| పాతాళములోనికి పోవుటకు తమకు ఆజ్ఞాపించవద్దని ఆయనను వేడుకొనెను. | 31 | And they besought him that he would not command them to go out into the deep. |
| అక్కడ విస్తారమైన పందుల మంద కొండ మీద మేయుచుండెను గనుక వాటిలో చొచ్చుటకు తమకు సెలవిమ్మని ఆయనను వేడుకొనగా ఆయన సెలవిచ్చెను. | 32 | And there was there an herd of many swine feeding on the mountain: and they besought him that he would suffer them to enter into them. And he suffered them. |
| అప్పుడు దయ్యములు ఆ మనుష్యుని విడిచిపోయి పందులలో చొచ్చెను గనుక ఆ మంద అక్కడ నుండి వడిగా పరుగెత్తి కొండనుండి క్రిందికి దిగి సముద్రములోపడి ఊపిరి తిరుగక చచ్చెను. | 33 | Then went the devils out of the man, and entered into the swine: and the herd ran violently down a steep place into the lake, and were choked. |
| మేపుచున్నవారు జరిగిన దానిని చూచి పారిపోయి, ఆ పట్టణములోను గ్రామములలోను ఆ సంగతి తెలియజేసిరి. | 34 | When they that fed them saw what was done, they fled, and went and told it in the city and in the country. |
| జనులు జరిగినదానిని చూడవెళ్ళి యేసు నొద్దకు వచ్చి, దయ్యములు వదలిపోయిన మనుష్యుడు బట్టలు కట్టుకొని స్వస్థచిత్తుడై, యేసు పాదముల యొద్ద కూర్చుండియుండుట చూచి భయపడిరి. | 35 | Then they went out to see what was done; and came to Jesus, and found the man, out of whom the devils were departed, sitting at the feet of Jesus, clothed, and in his right mind: and they were afraid. |
| అది చూచిన వారు దయ్యములు పట్టిన వాడేలాగు స్వస్థత పొందెనో జనులకు తెలియజేయగా, | 36 | They also which saw it told them by what means he that was possessed of the devils was healed. |
| గెరసీనీయుల ప్రాంతములోనుండిన వారందరు బహుభయ భ్రాంతులైరి. గనుక తమ్మును విడిచి పొమ్మని ఆయనను వేడుకొనిరి. ఆయన దోనె ఎక్కి తిరిగి వెళ్ళు చుండగా, | 37 | Then the whole multitude of the country of the Gadarenes round about besought him to depart from them; for they were taken with great fear: and he went up into the ship, and returned back again. |
| దయ్యములు వదలిపోయిన మనుష్యుడు, ఆయనతో కూడా తన్నుండనిమ్మని ఆయనను వేడుకొనెను. | 38 | Now the man out of whom the devils were departed besought him that he might be with him: but Jesus sent him away, saying, |
| అయితే ఆయన"నీవు నీ యింటికి తిరిగి వెళ్ళి, దేవుడు నీకెట్టి గొప్ప కార్యములు చేసెనో తెలియజేయుము"అనివానితో చెప్పి వాని పంపివేసెను వాడు వెళ్ళి యేసు తన కెట్టి గొప్ప కార్యములు చేసెనో ఆ పట్టణ మందంతటను ప్రకటించెను. | 39 | *Return to thine own house, and shew how great things God hath done unto thee.* And he went his way, and published throughout the whole city how great things Jesus had done unto him. |
| జనసమూహము ఆయన కొరకు ఎదురు చూచుచుండెను గనుకయేసుతిరిగి వచ్చినప్పుడు వారు ఆయనను చేర్చుకొనిరి. | 40 | And it came to pass, that, when Jesus was returned, the people gladly received him: for they were all waiting for him. |
| ఆ సమయములో సమాజ మందిరమునకు అధిపతియైన యాయీరు అను ఒకడు వచ్చి యేసు పాదముల మీద పడి, ఇంచుమించు పన్నెండేళ్ళ యీడు గల ఒక్కతేయైన తన కుమార్తె చనిపోవుటకుటసిద్ధముగానున్నదిగనుకతన యింటికి రమ్మని ఆయనను బతిమాలుకొనెను. | 41 | And, behold, there came a man named Jairus, and he was a **ruler** of the synagogue: and he fell down at Jesus' feet, and besought him that he would come into his house: Matt 9:18, Mark 5:22 |
| ఆయన వెళ్ళుచుండగా జన సమూహములు ఆయన మీద పడుచుండిరి. | 42 | For he had one only daughter, about twelve years of age, and she lay a dying. But as he went the people thronged him. |
| అప్పుడు పన్నెండేళ్ళనుండి రక్తస్రావ రోగముతో బాధ పడుచున్న యొక స్త్రీ ఎవని చేతను స్వస్థత నొందనిదై, | 43 | And a **woman** having an issue of blood twelve years, which had spent all her living upon physicians, neither could be healed of any, Matt 9:20, Mark 5:25 |
| ఆయన వెనుకకు వచ్చి, ఆయన వస్త్రపు చెంగు ముట్టెను. వెంటనే ఆమె రక్తస్రావము నిలిచిపోయెను. | 44 | Came behind him, and touched the border of his garment: and immediately her issue of blood stanched. |
| "నన్ను ముట్టినది ఎవరు" అని యేసు అడుగగా, అందరును -మేమెరుగమన్నప్పుడు, పేతురు,- ఏలినవాడా, జన సమూహములు కిక్కిరిసి నీ మీద పడుచున్నారనగా | 45 | And Jesus said, ***Who touched me?*** When all denied, Peter and they that were with him said, Master, the multitude throng thee and press thee, and sayest thou, Who touched me? |
| యేసు "ఎవరో నన్ను ముట్టిరి. నా నుండి ప్రభావము వెళ్ళుట నేను గమనించితిని" | 46 | And Jesus said, *Somebody hath touched me: for I perceive that virtue is gone out of me.* |

| | | |
|---|---|---|
| అనెను. తాను మరుగైయుండలేనని | | |
| గ్రహించిన ఆ స్త్రీ, వణకుచు వచ్చి ఆయన ఎదుట సాగిలపడి తాను ఎందు నిమిత్త మాయనను ముట్టెనో,వెంటనే తానేలాగు స్వస్థపడెనో ఆ సంగతి ప్రజలందరి యెదుట చెప్పెను. | **47** | And when the woman saw that she was not hid, she came trembling, and falling down before him, she declared unto him before all the people for what cause she had touched him, and how she was healed immediately. |
| అందుకాయన-, "కుమారీ, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను సమాధానము *గలదానవై* పొమ్ము" అని చెప్పెను. | **48** | And he said unto her, ***Daughter, be of good comfort: thy faith hath made thee whole; go in peace.*** Matt 9:22, Matt 9:29, Mark 5:34, Mark 10:52, Luke 7:50, Luke 17:19, Luke 18:42 |
| ఆయన ఇంకను మాటలాడు చుండగా సమాజ మందిరపు అధికారి ఇంట నుండి యొకడు వచ్చి,-నీ కుమార్తె చనిపోయి నదనియు బోధకుని శ్రమపెట్టవద్దనియు అతనితో చెప్పెను. | **49** | While he yet spake, there cometh one from the ruler of the synagogue's house, saying to him, Thy daughter is dead; trouble not the Master. |
| యేసు ఆ మాట విని "భయపడ వద్దు. నమ్మిక మాత్ర ముంచుము, ఆమె స్వస్థపరచబడును" అని అతనితో చెప్పి | **50** | But when Jesus heard it, he answered him, saying, ***Fear not: believe only, and she shall be made whole.*** |
| ఇంటికి వచ్చినప్పుడు పేతురు, యోహాను, యాకోబు అను వారిని ఆ చిన్నదాని తలిదండ్రులను తప్ప మరెవరిని ఆయన లోపలికి రానీయలేదు. | **51** | And when he **came** into the house, he suffered no man to go in, save Peter, and James, and John, and the father and the mother of the maiden. Matt 9:23, Mark 5:38 |
| అందరును ఆమె నిమిత్తముయేడ్చుచు రొమ్ము కొట్టుకొనుచుండగా, ఆయన వారితో – "యేడ్వవద్దు, ఆమె నిదిరించుచున్నదే *గాని* చనిపోలేదు" అని చెప్పెను. | **52** | And all wept, and bewailed her: but he said, ***Weep not; she is not dead, but sleepeth.*** |
| ఆమె చనిపోయెనని వారెరిగి ఆయన నపహసించిరి. | **53** | And they laughed him to scorn, knowing that she was dead. |
| అయితే ఆయన ఆమె చెయ్యి పట్టుకొని "చిన్నదానా, లెమ్ము" అని చెప్పగా, | **54** | And he put them all out, and took her by the hand, and called, saying, ***Maid, arise.*** |
| ఆమె ప్రాణము తిరిగి వచ్చెను గనుక వెంటనే ఆమె లేచెను. అప్పుడాయన ఆమెకు భోజనము పెట్టుడని ఆజ్ఞాపించెను. | **55** | And her spirit came again, and she arose straightway: and he commanded to give her meat. |
| ఆమె తలిదండ్రులు విస్మయమొందిరి. అంతట ఆయన జరిగినది ఎవరితోనూ చెప్పవద్దు అని వారి కాజ్ఞాపించెను. | **56** | And her parents were astonished: but he charged them that they should tell no man what was done. |